www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 29 ఆగస్టు 2024 **తెలంగాణ ప్రాంతీయం**



## మిషన్ భగీరథ ద్వారా నీరును సక్రమంగా ప్రజలకు అందించాలి

### ధర్మారం మండలంలో కలెక్టర్ పర్యటన

**ధర్మారం ఆగస్టు 28 (నినాదం న్యూస్)**
మిషన్ భగీరథ ద్వారా అందించే నీరును సక్రమంగా ప్రజలకు అందించాలని కలెక్టర్ శ్రీ హర్ష అన్నారు.
ధర్మారం మండలంలో పలు గ్రామాలలో కలెక్టర్ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ తో కలిసి మల్లాపూర్, కొత్తూరు, కటికన పేల్లి గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు అధికారులకు వివిధ రకాల సూచనలు అందించారు. మిషన్ భగీరథ ద్వారా అందించే నీరును సక్రమంగా ప్రజలకు అందించాలని ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కచ్చితంగా కల్పించాలని రేషన్ డీలర్ల ద్వారా ప్రజలకు అందుతున్న బియ్యాన్ని అక్రమ మార్గంలో చేరకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ఎల్ఆర్ఎస్ ద్వారా సేకరించిన దరఖాస్తులను సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాలని గ్రామాలలో నాటుతున్న మొక్కలను ప్రతి మొక్క సంరక్షించే బాధ్యత ఆ శాఖల అధికారులకు, బాధ్యత ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ వారు నీటినిలువలపై అలాగే దోమలు ఎక్కడైతే వృద్ధి చెందుతాయో ప్రజలను చైతన్యవంతులు చేయాలని అన్నారు. స్వశక్తి సంఘాల ద్వారా మహిళలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకునే విధంగా బ్యాంకర్లు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పలు రకాలుగా అధికారుల నుండి సూచనలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, మిషన్ భగీరథ రోహిత్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ రహిత ఎంపీ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28 (నినాదం న్యూస్):**
బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని తొర్రూరు వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నడిపించాలని వారు అన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాప్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు.

-మిగతా 2లో

## అంధకారం.. రాత్రి వేళ ఆ దారిలో భయం

**బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్**

**దారిలో నెలకొన్న సమస్య**

**విద్యుత్ దీపాలను కమ్మేసిన కోనోకార్పస్ చెట్లు**

**అటువైపే మందుబాబుల అడ్డా**

**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 28(నినాదం)**
పెద్దపల్లి బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. ఈ దారిలో డివైడర్ల మధ్యలో నాటిన మొక్కలు వృక్షాలుగా పెరిగాయి. ఎలక్ట్రికల్ పోల్స్ కంటే ఎత్తుగా పెరిగి విద్యుత్ దీపాల వెలుతురును కమ్మేయడంతో స్టేషన్ రోడ్ చీకటిగా మారింది. రాత్రి 10:30 గంటల తర్వాత ప్రభుత్వ ఐటిఐ ప్రహరీ గోడపై మందు బాబులు దర్జాగా కూర్చొని గంజాయి, మద్యం మత్తులో ఉంటున్నారని సమాచారం. పట్టణంలోని బస్టాండ్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలో రాత్రి వేళల్లో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి .ఇతర రాష్ట్రాల నుండి గుర్తుతెలియని దొంగలు రైల్లో ప్రయాణిస్తూ ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. సీసీ కెమెరాల కంటపడకుండా చీకటి ప్రదేశమైన బస్టాండ్ నుండి తిరిగి రైలు ద్వారా వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు 15 మంది మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారిన వాటిపై మున్సిపల్ అధికారులు దృష్టి సాధించడంలేదు. డివైడర్ల మధ్యలో పూల మొక్కల స్థానంలో ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను పెంచడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి.



## రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల ఆగస్టు 28( నినాదం న్యూస్)**
పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ముందుగా ప్రేమగా పలకరించి, అనంతరం వారి సమస్యలను తెలుసుకొని సేవలందించాలని సూచించారు. వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ సంతానం లేని దంపతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న సంతాన సాఫల్య కేంద్రాన్ని పట్టణ ప్రజల కొరకు ప్రారంభించామన్నారు. సంతానం లేని దంపతులకు అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న మొట్టమొదటి ఆసుపత్రిని పట్టణంలో నెలకొల్పామన్నారు. హార్మోన్ల పరీక్షలు, అత్యాధునిక ఆండ్రాలజీ ల్యాబ్, ఎండోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, (ఐయుఐ) ఇంట్రా యూట రైన్ఇన్ సెమినేషన్, ఐవిఎఫ్ ఈటి (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ ఎంబ్రియో ట్రాన్స్ ఫర్), ఐసి ఎస్ఐ (ఇంట్రా సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజక్షన్), అండాలను నిల్వ చేయడం, అండ దానం వంటి సేవలను మా ఆసుపత్రి అందిస్తుందని తెలియజేశారు. ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లలిత శ్రీనివాసులు ఎమ్మెల్యే యాదయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే యాదయ్య డాక్టర్ లలిత శ్రీనివాస్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోష్ రాథోడ్, చంద్రమౌళి, కమల మధు, సవిత చిరంజీవి, చెన్న నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టపగలు వీధిలైట్లు

- ముఖ్యమంత్రి ఇలాకాలో కరెంటుకు కొదువలేదనడానికి తార్కాణమా!
- విద్యుత్ వృధాను పట్టించుకోని అధికారులు



**కొడంగల్ ఆగస్టు 28 నినాదం న్యూస్**

పగటి పూట సూర్యుని వెలుతురులో సకల జీవజాతులు మనుగడ కొనసాగిస్తాయనేది సృష్టి ధర్మం. దీనినెవరూ కాదనలేరు. ఒకప్పుడు రాత్రి పూట ఇండ్లల్లో కిరసనాయిలు ఉపయోగించి దీపాలు పెట్టుకుని వెలుతురు పొందేవారు. కానీ వీధులలో చీకటే ఉండేది, పైగా వీధులు కూడా పరిశుభ్రంగా ఉండకపోయేవి. క్రమంగా పాలనలో మార్పులు వచ్చాయి. ప్రజల్లో చైతన్యం, జ్ఞానోదయం కలిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పల్లెకు కరెంటు చేరింది. ప్రతి కాలనీకి కరెంటు చేరింది... దీంతో ఏరాత్రి ఏ కాలనీకి వెళ్ళిన గ్రామాలు, పల్లెలు పట్టణాలు విద్యుత్ వెలుగులతో తలతలలాడుతున్నాయి.... ఇదంతా బాగానే ఉంది. కానీ వీధి లైట్లు రాత్రి వెలగడమే కాదు. పట్టపగలు సూర్యుడిని కాదని వెలుగుతున్నాయి.... సూర్యకాంతిని వెనక్కి నెట్టి తామే సృష్టిని కొనసాగిస్తున్నట్లుగా,రాత్రైన పగలైన మేము వెలుగుతూనే ఉంటామన్నట్లుగా వీధి దీపాలు వెలుగుతున్నాయి..... అదెక్కడో కాదు... ముఖ్యమంత్రి ఇలాకాలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాక, కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని .కొడంగల్ పట్టణానికి సమీప దూరంలో గల అప్పాయిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఆశమ్మ కుంట తాండలో మధ్యాహ్నం వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు పట్టించుకోకపోగా కనీసం గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా లైట్లు ఆపేయలేకపోయారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా సూచికల ఏర్పాటు

**బెల్లంపల్లి ఆగస్టు 28 (నినాదం న్యూస్)**

మందమర్రి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్ఐ రాజశేఖర్ ఆదేశాల మేరకు సిబ్బంది పలు ప్రాంతాలలో గురువారం రేడియం స్టిక్కర్‌లతో కూడిన ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. మందమర్రి పట్టణంలోని కమ్యూనిటీ హాల్,ఇతర కల్వర్టుల సమీపంలో రాత్రి వేళల్లో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడానికి.రాత్రి పూట సూచికలు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్‌లు ఏర్పాటు చేశారు.ఎఎస్సై



భగవత్,హోంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్‌లు రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతాయో ఆ ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్‌లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు. రేడియం స్టిక్కర్ల ఏర్పాటుతో రాత్రి పూట వెళ్లే వారికి ఇబ్బంది కలగకుండా ఆ రేడియం మెరుపులు కనిపించడంతో వారు అలర్ట్ అవుతారని సిబ్బంది తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజంతా శ్రమించి పనిచేసిన సిబ్బందిని ఎస్సై,స్థానిక ప్రజలు,పట్టణ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

డిసి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, ఆగస్టు 28( నినాదం న్యూస్)**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసి శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం అల్వాల్ సర్కిల్ లోనిబస్తీ దవఖానాలను డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం. గోకుల్ నగర్ లోని బస్తీ దవఖానాలలో సీజనల్ గా వచ్చే వ్యాధుల దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. దోమల వ్యాప్తి చెందే వ్యాధులు అయినటువంటి డెంగ్యూ మలేరియా. చికెన్ గున్యా లాంటి కేసులు నమోదైతే వెంటనే సంబంధిత ఎంటమాలజీ సిబ్బందికి వివరాలు ఇవ్వాలని అక్కడున్న డాక్టర్లకు తెలిపారు. ఎంటమాలజీ సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోకుల్ నగర్ కాలనీలో లోని చెరువుల పక్క కాలనీలలో యాంటీ లార్వల్ ఆపరేషన్, పరికరము ఫాగింగ్ కార్యకలాపాలు యుద్ధ ప్రాతిపదికన చేయవలసిందిగా ఆదేశించడం ఎంటమాలాజీ సిబ్బందికి తెలిపారు. వెంకటాపురం డివిజన్ గోకుల్ నగర్ పరిధిలో డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తితో ముఖాముఖిగా మాట్లాడి ఎంటమాలజీ సిబ్బంది వచ్చి దోమలను నివారించే కార్యకలాపాలు చేశారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనిల్ కుమార్, సూపర్వైజర్లు రాజు, గణేష్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

**అల్వాల్, ఆగస్టు 28 (నినాదం న్యూస్)**

వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్ పిఎస్ ఆవిర్భావ18 దినోత్సవం మల్కాజిగిరి చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆగష్టు 28 2007న మంద కృష్ణ మాదిగ సంఘం స్థాపించి విజలాంగులు వృదులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ. 200 వందల నుండి 500 వరకు 500 వందల నుండి 1500 వందల వరకు 1500 వందల నుండి రూ. 4000 వేల వరకు వికలాంగుల పెన్షన్ త్వరలో 6000 వేలు పెంపు వృదులు వింతంతువుల ఒంటరి మహిళల పెన్షన్ రూ. 4000 పెంపు కృష్ణ మాదిగ ఉద్యమా ఫలితమే వినయ్ తెలిపారు. మల్కాజిగిరిలో వి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సదరం క్యాంప్ ఏర్పాటు జి ఎచ్ ఎం సి కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు సదరం సర్టిఫికెట్ వారంలో వచ్చే కృషి చేయుంచిన ఘనత వి ఎచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి దేని అన్నారు. వికలాంగులకుఎక్కడ సమస్య ఉంటే వి ఎచ్ పి ఎస్ ఉంటుంది అన్నారు. 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి ఎస్ నాయకులు జి. నర్సింహా ఎచ్. సీత మహాలక్ష్మి పాల్గొన్నారు.



# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి..)

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జిఎస్‌టితో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారో.. ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ బ్యాంకు సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి తీసుకున్నారా అన్న విషయం తెలియజేయాలన్నారు. 24ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు మోపితే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్, ఉడుగుల వేణు, వెంకన్న, మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.